ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద ఎంపికైన అభ్యర్దులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో చెక్కులను పంపిణీ చేశారు.
2. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల విద్యార్ధులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు.
3. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్ర ఆర్థిక రంగం దెబ్బతింటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు విమర్శించారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

------------------------

**Rajiv Gandhi Civils Abhaya Hastham**

ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహద పడుతూ, మానవీయ కోణంతో పని చేస్తే అధికారుల జీవనం సార్ధకం అవుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం కింద సివిల్స్ లో ర్యాంకు సాధించిన 178 మందికి ఉప ముఖ్య మంత్రి లక్ష రూపాయిల చొప్పున చెక్కులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సివిల్స్ అభ్యర్థులు ఎన్ని సవాళ్ళ ఎదుర్కొన్నా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. మానవ వనరుల నైపుణ్యం రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందనీ, ఆ దిశగా సివిల్స్ కు తయారవుతున్న అభ్యర్ధులకు చేయూతగా ఆర్థిక వనరులను సమకూరుస్తున్నట్లు చెప్పారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,

పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు గడ్డం వినోద్, గండ్ర సత్య నారాయణ రావు, రాజ్ ఠాకూర్, ఇంకా ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

**MSL**

-------------------------

**Jagityala – Adluri Laxman**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు.

**బైట్ – మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బొల్లోరిగూడెం లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినిలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.

**బైట్ – జితేష్ వి. పాటిల్**

నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు కలెక్టర్ పంపిణీ చేశారు.

**BYTE**

**(PTC's)**

-------------------------

**GHMC-Mayor:**

వర్షకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా హైదరాబాద్ బస్తీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి GHMC అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జూబ్లీ హిల్స్ సర్కిల్ అంబేద్కర్ నగర్, ఉదయ్ నగర్ బస్తీలలో మేయర్ ఈ ఉదయం పర్యటించారు. బస్తీల్లో రోడ్లవెంట వేసిన నిర్మాణ

వ్యర్థాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ నగర్ నాలా రక్షణ గోడ కూలిన చోట వెంటనే ప్రత్యామ్నాయ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

**(MSL)**

------------------------

**KTR**

**కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పనతమవుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు అన్నారు.** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తాజా నివేదిక ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాద ఘంటికలను మోగిస్తోందన్నారు. ఆరు గ్యారంటీలకు బదులు విఫలమైన ఆర్థిక వ్యవస్థను ఇచ్చారన్నారు. తొలి త్రైమాసికంలోనే 10 వేల 583 కోట్ల రెవెన్యూ లోటు కనిపిస్తుందన్నారు. ఇప్పటికే 20 వేల 266 కోట్ల రూపాయల అప్పు చేశారని ఒక ప్రకటనలో కేటీఆర్ పేర్కొన్నారు.

**( MSL)**

------------------------

**Reservoirs water levels**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881అడుగుల వరకు నీటి నిల్వలు చేరుకున్నాయి. దీంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద ప్రభావం పెరగడంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64 వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 589 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది.

**(DESK)**

-------------------

**Film federation strike**

వేతనాల పెంపునకు సంబంధించి నిర్మాతలతో జరిపిన చర్చలు ఫలించకపోవడంతో నేటి నుంచి టాలీవుడ్ లో షూటింగ్స్ నిలిపివేయాలని ఫిలిం ఫెడరేషన్ నిర్ణయించింది. వేతనాల పెంపుపై ఇరువర్గాల మధ్య చర్చలు ఓ కొలిక్కి రాకపోవడంతో ఫెడరేషన్ కు సహకరించకుండా

గత శుక్రవారం నుంచే షూటింగ్స్ నిలిపివేయాలని ఫిలిం ఛాంబర్ ఆదేశించింది. తాజాగా ఫెడరేషన్ కూడా అదే నిర్ణయం తీసుకోవడంతో టాలీవుడ్ లో అన్ని సినిమాల షూటింగులు నిలిచిపోయాయి. ఇప్పటికే షెడ్యూల్ చేసిన షూటింగులను పూర్తిచేసేందుకు రెండ్రోజుల సమయం కేటాయిస్తామని ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ స్పష్టం చేశారు.

**(DESK)**

**------------------**

**SIRISILLA COLLECTOR**

నులి పురుగుల  నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ పంపిణీ చేశారు.

**PTC -RS**

**-------------------------**

**Yadadri- govt whip visit**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య  ఈ ఉదయం గుండాల మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో పర్యటించి, తాగునీరు, డ్రైనేజీ, రహదారి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**(PTC)**

----------------

**JANAGAMA – RYTHU BHEEMA**

ఈనెల 13లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని జనగాం జిల్లా వ్యవసాయ అధికారిని అంబికా సోని రైతులకు సూచించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జూన్ 5 వరకు కొత్త పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమా పథకం-2025 పాలసీలో చేరడానికి అర్హులని తెలిపారు. సంబంధిత ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని చెప్పారు.

**(PTC)**

-------------------

**NLG - COLLECTOR**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాల వైద్యులు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెకటర్ మాట్లాడుతూ, ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో వైద్య సేవలు మరింత పెంచాలన్నారు.

**(PTC)**

----------------------

**BRS - BANAKACHARLA**

బనకచర్లపై భారత రాష్ట్ర సమితి ఎంపీలు మరోసారి రాజ్యసభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ లో నిర్మించే ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని అందులో పేర్కొన్నారు. దీనివల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. రాజ్యసభలో బిఆర్ఎస్ సభ్యుడు సురేశ్‌రెడ్డి తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ అంశంపై చర్చ జరగాలంటూ గతంలో కూడా వారు నోటీసు అందజేశారు.

**(DESK)**

---------------------------

**TS RAINS**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ములుగు, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయని పేర్కొంది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. నిన్న సూర్యాపేట, వరంగల్,సిరిసిల్ల, మెదక్ , కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయని తెలిపింది. ఈ నెల 13 నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలియచేసింది.

**(DESK)**

-----------------------------

**CM**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం  పోలీస్ స్టేషన్ పరిధిలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఆగస్టు 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఇరు పక్షాల వాదనలు విని ఓయూ పీఎస్ పరిధిలో నమోదైన కేసును కొట్టివేస్తున్నట్లుగా తీర్పును వెలువరించింది.

**(desk)**

-----------------------